విలేకరులస మావేశంలో మాట్లాడుతున్నఎం పీరా ములు

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

● నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

అచ్చంపేటటౌన్, మార్చి 23: గత 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పి.రాములు అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందలేదన్నారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో దేశ ఆర్థికాభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. ఆర్థికాభివృద్ధి జరగాలంటే రవాణా వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నారు. అందుకుగాను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో నేషనల్ హైవేలపై దృష్టి కేంద్రీకరించి రోడ్ల విస్తరణ చేపట్టిందన్నారు. నియోజక వర్గ అభివృద్ధిలో తన వంతు కృషి చేశానన్నారు. కోదాడ నుంచి రాయిచూర్ 167 నేషనల్ హైవే, శ్రీశైలం నుంచి అచ్చంపేట, అలంపూర్ జోగుళాంబ, ఉప్పునుంతల నుంచి చింతపల్లి, కల్వకుర్తి రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. గద్వాల రైల్వేలైన్ తదితర అభివృద్ధి పనులపై పీఎం నరేంద్రమోదీకి వినతిపత్రం అందజేయగా సుముఖత వ్యక్తంచేశారన్నారు. అదేవిధంగా ఈ నెల 27వ తేదీన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు మంగ్యానాయక్, రేణయ్య, మండికారి బాలజీ, అడ్వకేట్ వెంకట్ శెట్టి, శ్రీను నాయక్, వసు రాంనాయక్, ఖలీల్, సురేశ్, పెద్దయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీరం పరామర్శ

బాధితకు టుంబసభ్యులనుప రామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, మార్చి 23: హైదరాబాద్‌లో శుక్రవారం బిల్డింగ్ నిర్మాణ పనుల వద్ద ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన కొల్లాపూర్ మండలం రాంనాయక్ తండాకు చెందిన రమేశ్ నాయక్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. శనివారం ఆయన ఉస్మానియా దవాఖాన వద్ద రమేశ్ నాయక్ మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల్లో పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

బిజినేపల్లి, మార్చి 23: మండలంలోని వట్టెం అడ్డగట్టుపై వెంకన్నస్వామి బ్రహ్మోత్సవాలు వైభవం గా కొనసాగుతున్నాయి. శనివారం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పూర్ణాహుతి, ధ్వజారోహణం, పల్లకీ సేవా నిర్వహించారు. అనంతరం సంతానం లేనివారికి గరుడప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, సత్యనారాయణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి చాకలి వెంకటమ్మ, భర్త చాకలి నిరంజన్ గారు కమ్మేర గ్రామం వద్ద గల విస్తీర్ణం 176.5 చ.గజాలు, ఇం.నం. 2-55 కొరకు ఒరిజినల్ డాక్యుమెంట్స్ 8543/2022, తేది: 13.12.2022 మరియు పై సదరు ఆస్తి కొరకు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 1259/2023, తేది: 02.03.2023ని ఆమె నాగర్‌కర్నూల్ నుండి అంతారం గ్రామంకి బైక్‌పై ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నారు. వారు ఎంత వెదికినా కానీ అది దొరకలేదు. ఆమె నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి వాటి గురించి ఫిర్యాదు చేసారు. పోలీస్ ద్వారా తగువిధంగా వెదికిన తర్వాత నాగర్ కర్నూల్ పోలీస్ SI గారు నం. 15202810231454184117, తేదీ 28.10.2023 గల మిస్సింగ్ సర్టిఫికేట్ ఇచ్చారు మరియు పోయిన డాక్యుమెంట్స్‌ను ఎంత వెదికినా అవి దొరకలేదని వారు తెలియజేసారు. పై డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికితే, నేటి నుండి 15 రోజులలోగా దానిని నాకు అందజేయగలరు.

సం/- లక్ష్మీకాంత రావు, అడ్వకేట్
1-4-143, న్యూటౌన్,
మహబూబ్‌నగర్, సెల్ : 9963496602

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి

శనైశ్చరుడికి పూజలు చేస్తున్న భక్తులు

బిజినేపల్లి, మార్చి 23: మండలంలోని వడ్డెమాన్ గ్రామంలోని శనేశ్వరాలయంలో శనివారం శనిత్రయోదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనంకోసం రాష్ట్ర, జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

WANTED TEACHING & NON-TEACHING STAFF

Wanted Senior & Junior Lecturers to teach (Inter + EAPCET + NEET + JEE Mains) for the following subjects specified. Salary is Negotiable for the experienced and deserving Candidates.

Subject	No.of posts	Non - Teaching staff	No. of posts
English	02	Tutors	04
Telugu	01	Male Wardens	04
Sanskrit	01	Female Wardens	04
Maths	04	Computer Operator	01
Commerce	01		
Physics	03		
Chemistry	03		
Botany	01		
Zoology	01		
Economics	01		
Civics	01		

Send your resume to the Principal or email: cvraman96@gmail.com or Whatsapp : 9010657875, 8686002333 on or before 25-03-2024.

C V RAMAN JUNIOR COLLEGE WANAPARTHY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పంట పొలాలకు జీపీ బోరు నీరు

గ్రామ పంచాయతీబో రు

వరి పొలానికి పారుతున్న నీరు

● పట్టించుకోని అధికారులు

బిజినేపల్లి, మార్చి 23: మండలంలోని మమ్మాయిపల్లిలో గ్రామ పంచాయతీ బోరు నీళ్లు కొందరు రైతులు పంట పొలాలకు వాడుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని బాలనాగయ్య ఇంటివద్ద ఉన్న గ్రామ పంచాయతీ బోరు నుంచి పైపుల ద్వారా కేఎల్ఐ కాల్వలోని గుంతలోకి నీరు మళ్లించి అక్కడి నుంచి మరో మోటరు ద్వారా సమీప పొలాలకు పారించుకుంటున్నారన్నారు. దీంతో పాటు కేఎల్ఐ కాల్వలో ఉన్న మరో గ్రామ పంచాయతీ బోరులో రైతులు సొంత మోటరు బిగించుకొని పంటలకు నీరు పారించుకునే ప్రయత్నం చేయగా నీరు సరిగా రాకపోవడంతో విరమించుకున్నారన్నారు. కాగా కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి అనుమతులతోనే గ్రామ పంచాయతీ బోరు ద్వారా పంటలకు నీరు పారించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తెలియకుండానే..

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సంధ్యను వివరణ కోరగా మాకు తెలియకుండానే గ్రామ పంచాయతీ బోరు నుంచి రైతులు పంట పొలాలకు నీరు పెట్టుకుంటున్నట్లు తమ దృష్టికి రాగా పైపులను తొలగించామని వివరణ ఇచ్చారు.

- పంచాయతీ కార్యదర్శి సంధ్య

నాగర్‌కర్నూల్‌లో ఫ్లాగ్‌మార్చ్

నాగర్‌కర్నూల్‌లో కవాతు పాల్గొన్న కేంద్రం బలగాలు, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మార్చి 23: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జెండా ఊపీ ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభించి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్‌అమలో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా, ప్రజలు స్వేచ్ఛగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు పోలీసు బలగాలతో కవాత్తు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, సీఐ కనకయ్య, నాగర్‌కర్నూల్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ హత్యకేసులో నిందితుడి అరెస్ట్

నాగర్‌కర్నూల్, మార్చి 23: తెలకపల్లి మండలం పెద్దపల్లికి చెందిన గౌనిలలిత(40) హత్య చేసిన నిందితుడిని పోలీసు లు అరెస్ట్ చేశారు. శనివారం ఎస్పీ గైక్వాడ్ వైభ వ్ రఘునాథ్ హత్య వివరాలను విలేకరులకు వివరించారు. లింగాల మండలం అవుసలికుంటకు చెందిన శివుడు అలియాస్ శివ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు. కొంత కాలం క్రితం శివకు లలితతో పరిచయం కాగా ఇరువురు చనువుగా తిరిగేవారన్నారు. తరచూ లలిత ఇంటికి వచ్చే శివ ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేశాడు. ఎలాగైనా వాటిని కాజేయాలని పక్కా ప్రణాళికతో ఈనెల 9వ తేదీన ఎప్పటిలాగా లలితను అచ్చంపేట కు పిలిపించుకొని సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆమెను తన ఆటోలో ఎక్కించుకొని బల్మూర్ మండలం మైలారంపరిధిలోకి తీసుకెళ్లాడు. అక్కడపొదల్లో ఇరువురు కలిసి మద్యం సేవించారు. మత్తులోఉన్న లలితను ఆమెచీరతో చేతులు కట్టేసి గొంతుకు బిగించాడు. అనంతరంతలపై రాయితో కొట్టి చాతిపై పగిలిన బీ రు సీసాతో పొడిచి హత్య చేశాడన్నారు. చనిపోయిందని నిర్ధారించుకొని ఆమె ఒంటిపై ఉన్న 20గ్రాముల బంగారు పుస్తెలతాడు, 24గ్రాముల నాను, 5 గ్రాముల చెవి బుట్టాలు, 1 గ్రాము మ్యాట్నీలు, 397గ్రాముల వెండి కడియాలు, ఆమెసెల్‌ఫోన్‌తో పరారయ్యాడని తెలిపారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి సీసీ పుటేజీల ఆధారంగా శివుడుని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడి నుంచి మొత్తం రూ.4 లక్షల విలువగల 6తులాల బంగారు, 40 తులాల వెండి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. కేసును చేధించిన ఎస్‌డీపీవో శ్రీనివాస్, సీఐ రవీందర్, ఎస్సై బాలరాజు, ఏఎస్సై జనార్దన్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను అభినందించారు.

వివరాలనువెల్లడిస్తున్న ఎస్పీ

భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి

అచ్చంపేటలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అచ్చంపేట రూరల్, మార్చి 23 : భారత దేశ స్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం మండల కార్యదర్శి మల్లేశ్ సయ్యద్, సమీర్, మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, మార్చి 23: బీఆర్ఎస్వీ, స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, ఎస్ఎస్యూ జిల్లా నాయకుడు దాస్ మాట్లాడారు.

తాడూరులో..

తాడూరు, మార్చి 23 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, డీవైఎఫ్ఐ నాయకుడు పరశురాం, కాశన్న, చంద్రయ్య, పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, మార్చి 23: మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింహా, రేణుక,భారతి పాల్గొన్నారు.

కొల్లాపూర్ ఎస్టీ బాలుర హాస్టల్ వద్ద ..

శాస్త్రోక్తంగా కామదహనం

శ్రీశైలం, మార్చి 23: శ్రీశైల మహా క్షేత్రంలో శనివారం ఫాల్గుణ శుద్ధ చతుర్దశి సందర్భంగా కామదహన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్వామిఅమ్మవార్లకు మల్లికాగుండం వద్ద పల్లకీలో షోడశోపచార పూజలు జరిపించి ఆలయోత్సవం నిర్వహించారు. అనంతరం గంగాధర మండపం వద్ద కామదహనం చేసినట్లు ఏఈవో హరిదాసు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామిఅమ్మవార్లకు నృత్య నివేదన

సాయంత్రం ఆలయ దక్షిణ మాడవీధిలో నిర్వహించిన కళారాధన కార్యక్రమంలో సికింద్రాబాద్‌కు చెందిన కూచిపూడి నృత్య భారతి, పసుపర్తి సాయిదీపిక బృందం సాంప్రదాయ నృత్యాలతో స్వామిఅమ్మవార్లకు నృత్య నివేదన చేశారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులకు నిర్ణీత సమయాల్లో దర్శనాలు కల్పిం చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అదే విధంగా ఆదివారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా క్షేత్ర గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు ఏఈవో హరిదాసు తెలిపారు.



శ్రీశైలం ప్రధానాలయం ఎదుట కామదహనం చేస్తున్న ఏఈవో

మద్యం పట్టివేత

శ్రీశైలం, మార్చి 23 : శ్రీశైల క్షేత్ర పరిధిలో మద్యం స్వాధీనం చేసుకొని ఓ యువకుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు శ్రీశైలం పాతాళగంగ ప్రాంతానికి చెందిన మధు శనివారం పొరుగు గ్రామం నుంచి బైక్‌పై మద్యం బాటిళ్లు తరలిస్తుండగా టోల్‌గేట్ వద్ద తనిఖీల్లో ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆలయం పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

పోషకాహారలోపం లేకుండా చూడాలి

పోస్టర్లుఆ విష్కరిస్తున్నఅద నపుకలె క్టర్,అధి కారులు

● అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, మార్చి 23: జిల్లాలో ఒక్కరు కూడా పోషకాహార లోపంతో బాధపడకూడదని, అందుకు జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ పోషణ పక్షం-2024 ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రీయ పోషణ్ పక్వాడా 2024లో జిల్లాను గ్రీన్ జోన్‌గాలో ఉండేలా అధికారులంతా కృషి చేయాలన్నారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ ఆట 369ల ద్వారా పోషకాహారంపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన, సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక, ఆహార పద్ధతులను, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు కల్పించడంతోపాటు రక్తహీనత తగ్గించడానికి చిరుధాన్యాలతో తయారు చేసిన సాంప్రదాయ వంటకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈసందర్భంగా అధికారులు ఏ గ్రామంలో కూడా పోషణలోపం ఉన్న వారు లేకుండా చేసేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో డీపీవో కృష్ణ, డీఎంవో రవికుమార్, డీఆర్‌డీఏ లక్ష్మీనారాయణ, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్ పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ఉండాలి

క్షయవ్యాధి పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అవగాహనతోనే వ్యాధిని నిర్మూలించ వచ్చని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అ న్నారు. ఈ నెల 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2025 నాటికి క్షయరహిత దేశంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. కార్యక్రమంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు రవికుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలిన బీఎస్పీ యువకులు

వంగూరు, మార్చి 23 : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో బీఆర్ఎస్‌లో చేరడానికి శనివారం మండలంలోని పొల్కంపల్లికి చెందిన బీఎస్పీ యువకులు మీసాల సురేష్,పర్వతాలుతో పాటు పలువురు యువకులు బీఆర్ఎస్ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు. వారు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గోపాల్, సుధాకర్ పాల్గొన్నారు.

గణితఫోరం జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్

కొల్లాపూర్, మార్చి 23: గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కొల్లాపూర్‌కు చెందిన శ్రీకాంత్ ఎంపికైనట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన జిల్లా గణిత ఫోరం కార్యవర్గ సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

8 మంది గైర్హాజరు

కల్వకుర్తి రూరల్, మార్చి 23 : కల్వకుర్తి పట్టణం, మండలంలో గురువారం పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీబాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జేపీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిబా పూలే బీసీబాలికల వికాస్, శ్రీ చైతన్య పాఠశాలలో నిర్మల పాఠశాలలతో పాటు మండలంలోని మార్చాలలో జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో గణితం పరీక్షకు1,741మంది విద్యార్థులకు 8 మంది గైర్హాజరుకాగా 1,733 విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో బాసూనాయక్ పేర్కొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

వంగూరు, మార్చి 23 : వంగూరు లో మండలంలోని డిండి చింతపల్లికి చెందిన కె.అఖిల 108 అంబులెన్స్‌లో ప్రసవించింది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. డిండి చింతపల్లికి చెందిన అఖిల నిండు గర్భిణిగా ఉండి నొప్పులతో బాధపడుతుండడంతో 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది ఆమెను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానాకు తరలిస్తుండగా అంబులెన్స్‌లో ప్రసవించింది. ప్రసవానంతరం ఆమెను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది వెంకటయ్య, శ్రీశైలం తెలిపారు.

ఇసుక టిప్పర్, ట్రాక్టర్లు పట్టివేత

తిమ్మాజిపేట, మార్చి 23: మండలంలోని ఆర్సీతండా వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అనుమతులు లేకుండా దుందుభి నుంచి ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి టిప్పర్, మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మూడు చెక్ పోస్టులు ఏర్పాటు

కొల్లాపూర్, మార్చి 23: స్థానిక సంస్థల ఎమ్మెల్సీతో పాటు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో మూడు చోట్ల భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కొల్లాపూర్ పట్టణంలోకి వచ్చే ప్రధాన మార్గం సింగవట్నం క్రాస్‌రోడ్డుతో పాటు పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్, చిన్నంబావి మండలం గోవర్ధగిరిన్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. తనిఖీ కేంద్రాల్లో పోలీసులు, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు విధుల్లో ఉంటారని ఆయన తెలిపారు.

మామిడి చెట్లు నరికివేత

కోడేరు, మార్చి 23: మండలంలోని ఎత్తం గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి తన పొలంలోని మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసినట్లు శనివారం పోలీసుస్టేసన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎత్తం గ్రామ శివారులోని తన పొలంలో నాలుగేండ్ల కిందట మూడు ఎకరాల్లో మామిడిచెట్లు నాటాన్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దండగులు తోటలోని 24 మామిడి చెట్లు, రెండు సపోటచెట్లను నరికివేశారన్నారు.

సారా పట్టివేత

పెద్దకొత్తపల్లి, మార్చి 23: మండలంలోని చంద్రబండ తండాలో శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనంపై అక్రమంగా సారా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనం, సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పశువులకు టీకాలు

తాడూరు, మార్చి 23 : మండలంలోని చర్లతిరుమలాపూర్‌లో శనివారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు జేఈవో రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, జ్ఞానయ్య, మల్లేశ్, మధు పాల్గొన్నారు.